నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మంగళవారం
18 ఫిబ్రవరి
2025
పేజీలు 8

గుంటూరు
పల్నాడు


# అంజిరెడ్డి హాస్పిటల్‌కు వెళ్లారా...

# ప్రాణాలు గోవిందా



- పసివాడి ప్రాణం తీసిన డాక్టర్ల నిర్లక్ష్యం
- శోక సంద్రంలో కుటుంబ సభ్యులు
- వికటించిన కాం క్లియర్ ఇంప్లాంట్ సర్జరీ
- మూడేళ్ల చిన్నారి మృతి
- రెండు నెలల క్రితం ఆపరేషన్ వికటించి గర్భిణీ మృతి
- పేదలను ఆరోగ్యశ్రీ పేరుతో. హాస్పటల్లో చేర్చుకొని లక్షల వసూళ్లు
- స్పందించని పల్నాడు జిల్లా వైద్య శాఖ అధికారులు







**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్యబ్యూరో**

ఆరోగ్యశ్రీ పేరుతో నరసరావుపేటలోని అంజిరెడ్డి హాస్పటల్ పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోంది. చెముడు ఉందని ఒక బాలుడిని అంజిరెడ్డి హాస్పిటల్ కు తీసుకువెళ్తే ఆ బాలుడి ప్రాణాలు నిలువునా తీశారు. ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వం ఆ పేద చిన్నారికి సుమారు రూ.1.50 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిన అదనపు డబ్బుల కోసం వేధించి ఇబ్బందులకు గురిచేశారు. చివరికి ఆ పసివాడి ప్రాణాన్ని అనంత వాయువుల్లో కలిపారు. ఇలాంటి సంఘటనలు గతంలో అంజిరెడ్డి హాస్పిటల్‌లో జరిగాయలు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. వైద్యంలో తేడా వస్తే బాధితులు ప్రశ్నిస్తే ఈ హాస్పిటల్ యాజమాన్యం బెదిరింపులకు కూడా పాల్పడుతోంది. సోమవారం ఓ చిన్నారి ప్రాణం హాస్పిటల్లో పోవడంతో ఆ పసివాడి బంధువుల గుండె తల్లడిల్లి పోతుంది. చెవులు వినపడటం **మిగతా 3వ పేజీలో**







## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మహిళలు మృతి

**నారాకోడూరు-బుడంపాడు జిబిసి రోడ్డుపై ఆటోను ఆర్టీసీ బస్సుఢీ**

**మృతులు సుద్ధపల్లి వాసులుగా గుర్తింపు**

**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :** మహిళా కూలీలు వెళుతున్న ఆటో జి బి సి రోడ్డుపై నారాకోడూరు- బుడంపాడు మధ్య ప్రమాదానికి ఈ ప్రమాదంలోరోడ్డు ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ముగ్గురు చేబ్రోలు మండలం శుద్ధపల్లి గ్రామానికి చెందిన మహిళలుగా గుర్తించారు. సోమవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వేగంగా వస్తున్న గుంటూరు తెనాలి పల్లె వెలుగు బస్సు ఢీకొనడంతో ముగ్గురు మృత్యువాత పడ్డారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరికి మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుల్లో శుద్ధపల్లి గ్రామానికి చెందిన అల్లం అరుణ, తోట సీతారావమ్మ, కుర్రా నాంచారమ్మ ఉన్నారు. చేబ్రోలు.మండలం శుద్ధపల్లి గ్రామానికి చెందిన వలస కూలీలు సోమవారం తెల్లవారుజామున బుడంపాడు వద్ద మిరపకాయలు పనికి వెళ్తున్నప్పుడు ఈ ప్రమాదం జరిగింది ఆటోలో సుమారు పదిమంది మహిళా కూలీలు ప్రయాణం చేస్తున్నారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు మృతులను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతదేహాలను పరిశీలించి, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని

**మిగతా 3వ పేజీలో**

### గ్రీన్ గ్రేస్ అపార్ట్‌మెంట్

## నిర్మాణ పనుల నిలిపివేత

**టౌన్ ప్లానింగ్ నిర్లక్ష్యంపై ఉన్నత స్థాయి అధికారులతో కమిటీ**

**గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ పై చట్టపరమైన చర్యలు - నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరంలోని గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ నిర్మాణ పనుల నిలిపివేత ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ తదుపరి నిర్మాణ పనులు చేయడం, నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక అధికారుల పర్యవేక్షణ లోపం తదితర అంశాల పై నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి అధికారుల కమిటీ ఏర్పాటు చేశామని, సదరు అపార్ట్మెంట్ కు పూర్తి స్థాయి అధికారిక అనుమతులు లేవన్నారు. కమిటీ నివేదిక మేరకు తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం **మిగతా 3వ పేజీలో**



# అంబటి సోదరులకు దాసోహం అంటున్న కార్పొరేషన్ అధికారులు : ధూళిపాళ్ళ విమర్శ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



అనుమతులన్నీ రద్దయినప్పటికీ బహిరంగంగా గృహప్రవేశాలు చేయిస్తున్న గ్రీన్ గ్రేస్ యాజ మాన్యం, పనులు నిలుపుదల చేయ మని కార్పొరేషన్ అధికారులు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ అనధికారి కంగా పనులు చేస్తున్న గ్రీన్ గ్రేస్ యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడానికి కారణం అంబటి మురళికి ఎందుకు వంత వాడుతున్నారు. ఉన్నత స్థాయి కమిటీ వేసిన కూడా అక్రమ కట్టడాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆంతర్యం ఏమిటి. గ్రీన్ గ్రేస్ యాజమాన్యం చేస్తున్న అక్రమాలు అవకతవకలను ఎప్పటికప్పుడు తాను బయటపెడుతూ నిరంతరం పోరాటం చేస్తున్నప్పటికీ కార్పొరేషన్ సిబ్బంది చూసి చూడనట్లు ఎందుకు వ్యవహరిస్తున్నారు. ఎవరైనా చిన్న చిన్న వాళ్ళు ఇల్లు కట్టుకోవడానికి చిన్నచిన్న తప్పిదాలు చేస్తే వారిని అదిరించి బెదిరించి చర్యలు తీసుకునే అధికారులు కళ్ళకు కట్టినట్లు అంబటి మురళి చేస్తున్న తప్పిదాలపై చర్యలు తీసుకోకుండా వారికి దాసోహం అంటున్నారు. కార్పొరేషన్ అధికారులు ఈ వ్యవహారాన్ని సీరియస్గా తీసుకోకపోతే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ స్పష్టం చేశారు. ఇప్పటివరకు చర్యలు తీసుకుంటారని ఎదురు చూశాం. రాత్రులు పనిచేస్తూ గృహప్రవేశాలు చేస్తున్నప్పటికీ కార్పొరేషన్ అధికారులు కళ్లప్పగించి చూస్తే ఇకపై ఊరుకునేది లేదని చెప్పారు.

## జిబిఎస్పై ఆందోళన చెందవద్దు

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో , ఔషధాలు అందుబాటులో ఉన్నాయి**

**రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

**గుంటూరు మెడికల్, మేజర్ న్యూస్ :** గుల్లియన్ బారీ సిండ్రోమ్ (జి.బి.ఎస్.) విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, అన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రుల (జి.జి.హెచ్.) లో తగిన వైద్య సేవలు, ఔషధాలు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య, మరియు వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ జిబిఎస్ పై ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని, నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ వ్యాధి ప్రబలడానికి గల ప్రధాన కారణాలను నిశితంగా పరిశీలించడం జరుగుతోందన్నారు. ఈ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నేడు సమీక్ష నిర్వహించి గతంలో నమోదు అయిన జిబిఎస్ కేసుల వివరాలను పూర్తి స్థాయిలో విశ్లేషించి, ఈ వ్యాధి సోకడానికి, విస్తరించడానికి గల కారణాలను గుర్తించాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న ఈ వ్యాధి లక్ష మందిలో ఒకరిద్దరికి మాత్రమే వచ్చే అవకాశం ఉంటున్నారు. శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ పొరపాటున ఫెరిఫెరల్ నరాలపై దాడి చేయడంతో కండరాల బలహీనత, తిమ్మిర్లు రావడం, కాళ్లు చచ్చుబడిపోవటం వంటి సమస్యలు తలెత్తుతాయన్నారు. ఎటువంటి చికిత్స అవసరం లేకుండానే 85 శాతం వరకూ ఈ వ్యాధి తగ్గిపోయే అవకాశం ఉందని, మిగిలిన 15 శాతం మందికి మాత్రమే ఇమ్యూనోగ్లోబులిన్ ఇంజక్షన్లు ఇవ్వాల్సి ఉంటున్నారు. ఇటు వంటి అనారోగ్య సమస్యలు ఏమాత్రం బయపడిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించి తగు వైద్య సేవలు పొందాలని ఆయన కోరారు. రాష్ట్రంలో గత ఏడాది పది ప్రభుత్వ ఆసుపత్రుల్లో 301 కేసులు నమోదుకాగా, వీటిలో అధిక మొత్తంలో 115 కేసులు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నమోదవ్వడానికి కారణం ఆ ఆసుపత్రిలో న్యూరాలజీకి సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలు, ఔషధాలు అందుబాటులో ఉండటమేనన్నారు. అదే విధంగా ఈ ఏడాది జనవరిలో 43 కేసులు నమోదు కాగా వారిలో 17 మంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో జిబిఎస్ వ్యాధి బారిన పడిన వారికి తగిన వైద్య సేవలు అందజేసేందుకు అవసరమైన ఇమ్యూనోగ్లోబులిన్ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయని, ఏఒక్కరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఒక పేషంట్ కి రోజుకి ఐదు ఇంజక్షన్లు ఐదు రోజుల పాటు ఇవ్వాల్సి ఉంటుందని, బహిరంగ మార్కెట్ లో ఈ ఇంజక్షను ఖరీదు దాదాపు రూ.20 వేల వరకూ ఉందని, అయితే ప్రభుత్వ ఆసుపత్రిలో దీన్ని ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, ఎన్.టి.ఆర్.వైద్య సేవ పథకం క్రింద కూడా ఈ వ్యాధి కవర్ చేయబడుతున్నదన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సి.ఎస్. ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ పూనే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దాదాపు 181 మందిలో ఈ జిబిఎస్ వ్యాధి లక్షణాలను గుర్తించడంతో ప్రభుత్వం అప్రమత్తమైందన్నారు. ఈ వ్యాధి వ్యాప్తికిగల కారణాలను ఐసిఎమ్ఆర్ బృందం పరిశీలిస్తోందని, జీవ కాలుష్యం ఈ వ్యాధి ప్రబలడానికి ప్రధాన కారణం కావచ్చనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ జిబిఎస్ వ్యాధి కాళ్లలో ప్రారంభమై పైవరకు వ్యాపిస్తోందని, తిమ్మిర్లు, నడవలేని స్థితి సంభవిస్తుందన్నారు. సాధారణ జలుబుగా ఈ వ్యాధి ప్రారంభమై అజాగ్రత్తగా ఉంటే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉంటున్నారు. కాబట్టి ఈ వ్యాధి లక్షణాలు ఏమాత్రం బయపడినా సరే వెంటనే వైద్యులను సంప్రదించి తగు వైద్య సేవలు పొందాల్సిన అవసరం ఉంటున్నారు. రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు డా.నరసింహం ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ వర్సిటీలో డ్రోన్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో డ్రోన్ టెక్నాలజీ సెంటర్ (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ అటానమస్ సిస్టమ్స్)ను ప్రారంభించామని వర్సిటీ వైస్ చాన్స్లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ డ్రోన్ టెక్నాలజీ సెంటర్ను హైదరాబాద్లోని ఎస్ఈసీ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు విజ్ఞాన్స్ యూనివర్సిటీల సంయుక్త ఆర్థిక సౌజన్యంతో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. డ్రోన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హైదరాబాద్లోని ఎస్ఈసీ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డీ.విద్యాసాగర్ ముఖ్య అతిథిగా హాజరై డ్రోన్ సెంటర్ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ సెంటర్ను విజ్ఞాన్స్ వర్సిటీలో ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సెంటర్ వలన విద్యార్థులకు డ్రోన్ డిజైన్, ప్రోగ్రామింగ్, డ్రోన్ల వినియోగంపై శిక్షణ అందిస్తామన్నారు. డ్రోన్ టెక్నాలజీలో హ్యాండ్స్-ఆన్ అనుభవం కల్పించేందుకు ల్యాబ్ సౌకర్యాలు, విద్యాపరమైన కోర్సులు, వర్క్షాప్‌లు నిర్వహిస్తామన్నారు. డ్రోన్ టెక్నాలజీ, ఆటోనమస్ నావిగేషన్, రిమోట్ సెన్సింగ్పై ప్రత్యేక కోర్సులను ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. విద్యార్థులకు పరిశ్రమ నిపుణులతో వర్క్షాప్‌లు, సెమినార్లు, అతిథి ఉపన్యాస కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులకు కొత్త డ్రోన్ ఆధారిత స్టార్టప్‌లను ప్రారంభించేందుకు మద్దతును అందిస్తామన్నారు. పరిశ్రమలతో కలిసి కొత్త డ్రోన్ సొల్యూషన్ల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. డ్రోన్ టెక్నాలజీలో అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలతో సహకారానికి తోడ్పాటు పడతామన్నారు. డ్రోన్ టెక్నాలజీలో విద్యార్థులకు పోటీలు మరియు హ్యాకథాన్‌లు నిర్వహించి వాటిలో శిక్షణ మరియు నైపుణ్యాభివృద్ధి చేస్తామన్నారు. డ్రోన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామింగ్‌పై పోటీలు నిర్వహించడం, డ్రోన్ పై కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించే కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ డ్రోన్ సెంటర్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ, పరిశోధనలను అభివృద్ధి చేస్తూ, పరిశ్రమ అవసరాలకు తగిన నైపుణ్యాలను అందించేందుకు ఓ మంచి వేదికగా నిలుస్తుందన్నారు. విద్యార్థులకు ఈ డ్రోన్ సెంటర్ వలన ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్ట్ అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. అంతేకాకుండా మల్టీ-డిసిప్లినరీ కోర్సులు, పేటెంట్లు మరియు నూతన ఆవిష్కరణల అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గీతా గోవిందం సేవా సమితి (ట్రస్ట్) పేద విద్యార్థికి అభయహస్తం




**ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు అన్ని రకాల సహాయ సహకారాలు**

**గుంటూరు మేజర్ న్యూస్ :** తిరుపతి పట్టణంలో బీసీ కులానికి చెందిన ఆవుల మునస్వామి యాదవ్ భార్య వెంకటలక్ష్మిల కుమార్తె అయిన ఆవుల మునీశ్వరి యాదవ్ అనే అమ్మాయి ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించి, జేఈఈ మెయిన్స్ లో అత్యున్నత ర్యాంకు సాధించింది. ఆ ర్యాంకుకు గాను అస్సాం రాష్ట్రంలోని ఎన్.ఐ.టిలో ట్రిపుల్.ఈ (బీటెక్) సీటు సాధించింది. అయితే ఆ కుటుంబం చాలా ఆర్థికంగా వెనకబడటంతో కాలేజీ ఫీజ్ కట్టలేని పరిస్థితి నెలకొన్నదని, ఆ సమయంలో వారికి స్థానికంగా తిరుపతి పట్టణంలోని ఎస్వీ యూనివర్సిటీలో ప్రొఫెసర్ వరదరాజులు గత కొంతకాలంగా గీతా గోవిందం సేవా సమితి (ట్రస్ట్)లో సభ్యులుగా పనిచేస్తున్నారని తెలుసుకొని, ఆ విద్యార్థిని ప్రొఫెసర్ వరదరాజులును కలిసి, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని ఆయనకి క్షుణ్ణంగా తెలపడం జరిగింది. అనంతరం ప్రొఫెసర్ వరదరాజులు గీతా గోవిందం ప్రెసిడెంట్ దామోదరం, అదేవిధంగా ట్రస్టు సభ్యులకు తెలియజేశారు. అనంతరం ఆ ట్రస్ట్ సభ్యులు ఆ విద్యార్థిని చదువుకు అయ్యే ఖర్చును సభ్యులు అందిస్తామని ఆ విద్యార్థినికి, వారి తల్లిదండ్రులకు హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా గీతా గోవిందం ట్రస్ట్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఆ అమ్మాయి చదువుకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఆ విద్యార్థిని ఇప్పుడు ఫోర్త్ ఇయర్ మరో రెండు నెలల్లో పూర్తి కావస్తుంది. అలాగే చదువుతూ ఎన్.సి.సి లో "సి" సర్టిఫికెట్ పొందింది, క్యాంపస్ సెలక్షన్ లో ఉద్యోగం కూడా పొందడం జరిగిందని గీతాగోవిందం ట్రస్ట్ సభ్యులకు తెలిపింది. తన చదువుకు సహకరించిన గీతాగోవిందం ట్రస్టుకు రుణపడి ఉంటానని, అలాగే రాబోయే రోజుల్లో తన వంతు సహాయ సహకారాలు ఆ ట్రస్టుకు అందిస్తానని తెలిపింది. తాను సాధించిన ఉద్యోగానికి ఆనందం వ్యక్తం చేస్తూ, గీతా గోవింద ట్రస్టు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపింది. అనంతరం ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వారికి పేద విద్యార్థిని, విద్యార్థులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించడానికి గీతాగోవిందం ట్రస్టు సభ్యులు ఎప్పుడూ ముందుంటామని తెలిపారు. అదేవిధంగా ఆర్థికంగా వెనుకబడిన ప్రతి విద్యార్థి చదువులో రాణించాలనే సంకల్పంతో తోడుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గీతా గోవిందం ట్రస్ట్ సభ్యులు బాలగురప్ప, వరదరాజులు, కాకులూరు గుణశేఖర్, మధు, బిడి ప్రసన్న, బట్ట భాస్కర్, రామచంద్ర, ఉమాపతి, వెంకటేష్, గంగాధర్, ఉమాదేవి, మునిరాం తదితరులు పాల్గొన్నారు.

# నారాకోడూరు ప్రమాదంపై కేంద్రమంత్రి పెమ్మసాని దిగ్భ్రాంతి

- **మృతుల కుటుంబాలకు సహాయం నిమిత్తం చర్యలు**
- **అధికారిక చర్యల నిమిత్తం కలెక్టర్‌కు పెమ్మసాని ఆదేశాలు**
- **వ్యవసాయ కూలీల మృతి పట్ల పెమ్మసాని సంతాపం**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** బుడంపాడు నారాకోడూరు రహదారిపై సోమవారం జరిగిన ఘోర ప్రమాదం పట్ల గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు తక్షణమే స్పందించారు. చేబ్రోలు మండలం సుద్దపల్లి గ్రామానికి చెందిన వలస కూలీలు బుడంపాడు వద్ద సోమవారం ఉదయం మిరపకాయల పనికి వెళుతుండగా జరిగిన ప్రమాదం విదితమే. ఈ ఘటనపై విషయం తెలుసుకున్న వెంటనే కేంద్ర ప్రభుత్వ ఆదేశాల నిమిత్తం భోపాల్ పర్యటనలో ఉన్న పెమ్మసాని స్పందిస్తూ క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్సలు అందజేయాలని జిజిహెచ్ సూపరిండెంట్ యశస్వీ రమణకు ఆదేశించారు. మృతి చెందిన ముగ్గురు వ్యవసాయ కూలీల కుటుంబాలతో పాటుగా క్షతగాత్రులను కూడా ప్రభుత్వం తరపున తక్షణమే ఆదుకుంటామని స్పష్టం చేశారు. ఆ దిశగా తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నాగలక్ష్మి కి సూచించడంతోపాటు ప్రమాదం జరగడానికి గల కారణాలను పరిశీలించి, తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. మృతి చెందిన వ్యవసాయ కూలీలు అరుణ, సీతారావమ్మ, నాంచారమ్మల మృతి పట్ల ఆయన సంతాపం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన సమయంలో ఆటో లో పదిమంది ప్రయాణిస్తున్నారని తెలుసుకొని ఆయన విస్మయం వ్యక్తం చేశారు. పరిమితికి మించి ప్రజలను తీసుకెళ్తున్న ఆటోలు, ఇతర వాహనాలపై చర్యలు తీసుకోకుండా రవాణా శాఖ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అందజేయాలని అధికారులకు పెమ్మసాని గారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# పర్యాటకరంగా గృహాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలి



**గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశం**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** : పర్యాటక రంగం అభివృద్ధి కోసం అతిథి గృహాల్లో సురక్షితమైన పారిశుద్ధ్య నిర్వహణను మెరుగు పర్చేందుకు ప్రవేశ పెట్టిన స్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్ విధానంను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా అమలు జరిగేలా పటిష్ట ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో స్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్ విధానం (ఎస్ జీ ఎల్ ఆర్ ఎస్) జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ తాగునీరు మరియు పారిశుద్యం శాఖ, టూరిజం మంత్రిత్వ శాఖ సంయుక్తంగా ఆతిధ్య గృహాలకు స్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్ విధానంను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పర్యాటక రంగంలో ఆతిద్యానికి సంబంధించి హెూటల్స్, లాడ్జిలు, హెూమ్ స్టే లు, ప్రార్ధనాలయాలకు సంబంధించిన సత్రాలలో పారిశు ధ్య నిర్వహణ ప్రమాణాలకు అనుగుణంగా స్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్ ను కేటాయించటం జరుగుతుందన్నారు. ఆతిధ్య గృహాలలో సురక్షితమైన పద్ధతులలో పారిశుద్ధ్య పనులను అమలు చేయటం, ఘన వ్యర్థాల వేరు చేయుట, ద్రవ వ్యర్థాలు తగ్గించుట, తిరిగి వినియోగించుట, రీచార్జి చేయుట, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని వినియోగించకుండుట, వినియోగించే ప్లాస్టిక్ ను సక్రమంగా నిర్వహణ చేయుట, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుట తదితర అంశాలను ఎస్ జీ ఎల్ ఆర్ ఎస్ కమిటీలు పర్యవేక్షించటం జరుగుతుందని, నిర్దేశిత ప్రమాణాలు ప్రకారం 1లీఫ్, 3లీఫ్, 5లీఫ్ స్టేటస్ కేటాయించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలను పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో కలెక్టర్ చైర్మన్ గా, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ మెంబరు కన్వీనర్ గా , జిల్లా పరిషత్ సీఈఓ, ఎంపీడీవోలు, జిల్లా టూరిజం శాఖ అధికారి సభ్యులుగా కమిటీ ఉంటుందని, డివిజన్ స్థాయిలో రెవెన్యూ డివిజన్ అధికారి, సబ్ కలెక్టర్ చైర్మన్ గా ఆర్ డబ్ల్యు ఎస్ డీఈఈ మెంబరు కన్వీనర్ ,డీఎల్డీవోలు, ఎంపీడీవోలు సభ్యులుగా, కమిటీ ఉంటుందన్నారు. జిల్లా, డివిజన్ స్థాయి కమిటీలలో మున్సిపల్ కమిషనర్లను సభ్యులుగా చేర్చటం జరుగు తుందన్నారు. ర్యాంకింగ్ కు నిర్దేశించిన అంశాలపై షెడ్యూల్ ప్రకారం ఆతిధ్య రంగంలోని ప్రైవేటు అసోసియేషన్లు, ప్రార్ధనాలయాల్లోని సత్రాలకు సంబంధించి దేవాదాయశాఖ, మైనార్టీశాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ శిక్షణ అవగాహన కార్యక్రమాలు 2025 ఫిబ్రవరి 28వ తేది నాటికి నిర్వహించాలన్నారు. నిర్దేశిత ప్రమాణాల ప్రకారం ఆతిధ్య రంగం వారు వ్యక్తిగతంగా ర్యాంకింగ్ లు 2025 మార్చి 15 తేది నాటికి ప్రకటించుకోవాలని, వాటిని 2025 మార్చి 31 తేది నాటికి కమిటీలు వెరిఫికేషన్ చేయాలన్నారు. జిల్లాలో 30 ఏప్రిల్ 2025 తేది నాటికి కనీసం 5 ఆతిధ్య వసతి గృహాలకు ర్యాంకింగ్ ఇవ్వాలని, 2025 అక్టోబరు 2 నాటికి రాష్ట్రంలోని 1000 ఆతిధ్య వసతి గృహాలకు ర్యాంకింగ్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. స్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్ విధానానికి సంబంధించి జిల్లాలోని అన్ని కేటగిరిల్లోని ఆతిధ్య గృహాలను మ్యాపింగ్ చేయాలని, వీటిలోని పారిశుద్ధ్యం, హౌస్ కీపింగ్ సిబ్బంది నిరంతరం శిక్షణ కార్యక్రమాలు, అంతర్గతంగా పారిశుద్ధ్యం ప్రమాణాల ఆడిట్, పారిశు ద్ధ్యం స్థితి తదితర అంశాలపై కమిటీలు పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో అర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ కళ్యాణ చక్రవర్తి, జిల్లా పరిషత్ సీఈఓ జ్యోతిబసు, ఆర్డీఓ శ్రీనివాసులు, జిల్లా టూరిజం అధికారి శ్రీరమ్య, హెూటల్స్ అసోసియేషన్ సభ్యులు పి బాల సుబ్రహ్మణ్యం, పంచాయితీ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# మరోసారి కూటమి సత్తా చాటుదాం

- ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలి
- కార్పొరేటర్లు, కూటమి నేతల సమావేశంలో ఎమ్మెల్యే నసీర్
- ఆలపాటిని అధిక మెజార్టీతో గెలిపిద్దాం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఎనిమిది నెలల క్రితం రాష్ట్రంలో దుర్మార్గపు ప్రభుత్వాన్ని కూలదోసి, కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు నాయకులు, కార్యకర్తుల సైనికుల్లా పని చేశారని, మళ్లీ మరోసారి అదే అంకితభావంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ పిలుపునిచ్చారు. సోమవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో కార్పొరేటర్లు, క్లస్టర్ ఇన్చార్జులు, నాయకులతో ఎమ్మెల్యే నసీర్ సమావేశమయ్యారు. కూటమి బలపరిచిన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించేందుకు చేపట్టవలసిన ప్రణాళికల గురించి చర్చించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో టీడీపీ శ్రేణులు ఎంతో నిబద్ధతతో పార్టీ కోసం పని చేస్తారని, మరోసారి వారంతా కలిసికట్టుగా ఆలపాటి రాజాను గెలిపించే వరకు విశ్రమించకూడదని సూచించారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో యువతకు బంగారు భవిష్యత్తు అందించేందుకు విజన్ తో ముందుకు వెళుతున్నారని తెలిపారు. పట్టభద్రులకు ఈ విషయాన్ని వివరించి, ప్రతి ఒక్కరినీ పోలింగ్ బూత్ వరకు నడిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వంలోని ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఆలపాటి రాజాను గెలిపించి సీఎం చంద్రబాబు నాయుడుకు గిఫ్ట్ గా అందిద్దామని పిలుపునిచ్చారు.

**ఉపాధ్యాయులకు పిలుపు దూరంలో ఉంటాం**

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ గుంటూరులోని నారాయణ కాలేజీలో ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిని ఆప్యాయంగా పలకరిస్తూ వ్యక్తిగతంగా వారి ఆర్థిక పరిస్థితులు, సమస్యలు వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువత కోసం, ఉపాధ్యాయుల కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. అదే సమయంలో డీఎస్సీ నియామకాల ద్వారా ఉపాధ్యాయుల కల సాకారం చేయబోతున్నట్లు వెల్లడించారు. అనంతరం ఏ చిన్న సమస్య వచ్చినా ఒక్క పిలుపు దూరంలో ఉంటానని, మాజీ మంత్రి ఆలపాటి రాజాను శాసన మండలికి పంపించడం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆలపాటికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రీన్ గ్రేస్ అపార్ట్‌మెంట్ నిర్మాణ పనుల నిలిపివేత

(మొదటి పేజీ తరువాయి)

నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ ను సదరు యాజమాన్యం నగర పాలక సంస్థ నుండి చట్టబద్ధత, నిర్దేశిత అనుమతులు లేకుండా కేవలం డీమ్డ్ ప్లాన్ తో నిర్మాణ పనులు చేట్టిందని, గత ఏడాది తాము కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం పూర్తి స్తాయిలో అందుబాటులో ఉన్న డాక్యుమెంట్స్ ను పరిశీలించిన తరువాత ప్రభుత్వానికి అపార్ట్మెంట్ అనుమతుల్లో 19 మంది అధికారుల పాత్రపై సమగ్ర నివేదిక పంపామన్నారు. గతే ఏడాది ఆగస్ట్ 21 న తాము సదరు అపార్ట్మెంట్ నిర్మాణ పనులను, పరిసరాలను సమగ్రంగా పరిశీలించి అప్పటివరకు పలు దఫాలుగా నగర పాలక సంస్థ ఇచ్చిన షార్ట్ ఫాల్ నోటీసు లను, రైల్వే, పోల్యుషణ్ కంట్రోల్ బోర్డు, ఫైర్ డిపార్టుమెంటుల యన్.ఓ.సి లను పరిశీలించి తక్షణం నిర్మాణ పనుల ఆపాలని స్టాప్ నోటీసులను జారీ చేశామన్నారు. 2023లోనే రైల్వే శాఖ గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ కు తాము జారీ చేసిన యన్.ఓ.సి ని రద్దు చేసిందని, సదరు రద్దు డాక్యుమెంట్‌లను నాటి పట్టణ ప్రణాళిక ఉన్నతాధికారులకు ఇవ్వలేదన్నారు. తదుపరి పట్టణ ప్రణాళిక అధికారులను పనులు జరగకుండా పర్యవేక్షించాలని ఆదేశించామని, అయినప్పటికీ పనులు జరుగుతున్నట్లు పలు ఆరోపణలు వచ్చాయన్నారు. ఆదివారం సదరు అపార్ట్మెంట్ లో ఒక ప్లాట్ యజమాని గృహప్రవేశం కూడా చేశారని మీడియా ముఖంగా తెలియగానే అదనపు కమిషనర్ ఆధ్వర్యంలో పట్టణ ప్రణాళిక, డిప్యూటీ కమిషనర్, ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. సదరు అధికారుల బృందం గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ ను పరిశీలించి ఇచ్చిన నివేదికను పరిశీలించి బాధ్యులైన అధికారులు, అపార్ట్మెంట్ యజమాని పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సదరు కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటి కమిషనర్ సి.హెచ్ శ్రీనివసరావు, సిటీ ప్లానర్ రాంబాబు, డి.సి.పి సూరజ్, ఈ.ఈ కోటేశ్వర రావు, యస్.యస్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పైలెట్ గ్రామాల్లో రీ సర్వే వెంటనే పూర్తి చేయాలి : జేసీ




**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ సోమవారం రీ సర్వే పైలెట్ ప్రాజెక్ట్ గా జిల్లాలోని 14 మండలంలోని 14 గ్రామాలకు సంబంధించిన అధికారులతో సోమ వారం సమావేశం అయ్యారు. రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వేయర్ లు, గ్రామ సర్వేయర్ లు, గ్రామ రెవెన్యూ అధికారులకు అలానే డిప్యూటీ ఇన్స్పెక్టర్స్ ఆఫ్ సర్వే, ఏడి సర్వే, గుంటూరు కలెక్టరు కార్యాలయంలో సమీక్షా సమావేశమును ఏర్పాటు చేశారు, మండలాల వారిగా రీ సర్వే ప్రక్రియ ప్రస్తుత స్థితిని, అలానే రాబోవు వారంలోగా స్టేజి-1 ప్రక్రియను అన్ని మండలాలు పూర్తి స్థాయిలో పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా రీసర్వే కు సంబందించిన తహశీల్దార్లు, రెవెన్యూ డివిజనల్ అధికారి, గుంటూరు, సబ్ కలెక్టరు, తెనాలి తో వీడియో కాన్ఫరెన్సు ద్వారా రివ్యూ నిర్వహించారు. సదరు విషయమై అవసరమైతే పైలట్ ప్రాజెక్ట్ గ్రామాలలో టీములు గా వేసి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు., ఎటువంటి అలసత్వం వహించవద్దని సిబ్బంది కి జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు.

## అంజిరెడ్డి హాస్పిటల్‌కు వెళ్లారా.. ప్రాణాలు గోవిందా..

(మొదటి పేజీ తరువాయి)

లేదు అని హాస్పటల్ కి తీసుకెళితే నిర్ధాక్షణంగా ప్రాణం తీసి పసివాడి మృతదేహాన్ని హాస్పటల్ యాజమాన్యం బంధువులకు అప్పగించిన తీరు చూపరులను కన్నీరు పెట్టిస్తోంది. ఆరోగ్యశ్రీ నిధులను కూడా ఈ హాస్పిటల్ యాజమాన్యం కొల్లగొడుతోంది. రోగులు, వారి బంధువులు ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. అయితే చనిపోయిన పసివాడి ప్రాణానికి సోమవారం హాస్పటల్ యాజమాన్యం వెలకట్టినట్లు తెలుస్తోంది. బంధువులను బెదిరించారు. ఆందోళన కారులను లొంగదీసుకున్నారు. పెద్ద ఎత్తున పైరవీలు చేసి ఎవరి పైసలు వాళ్లకిచ్చి మమ అనిపించుకున్నట్లు తెలిసింది. పల్నాడు జిల్లా కేంద్రానికి తల మానికంగా నిలిచిన నరసరావుపేటలో ఈ సంఘటన జరిగినా జిల్లా వైద్య శాఖ అధికారులు ఏ మాత్రం స్పందించకపోవడం పలు విమర్శలకు, అనుమానాలకు తావిస్తోంది. మాకు అంజిరెడ్డి హాస్పిటల్ మీద నమ్మకం లేదయ్యా.. గతంలో మా ఆయన విషయంలో మోసపోయాం.. గత్యంతరం లేక మా మనవడిని ఆసుపత్రిలో చేర్పించాం... ఆరోగ్యశ్రీ పేరుతో ఆసుపత్రిలో చేర్పించుకొని రూ. 50 వేలు తీసుకొని మా మనవడి ప్రాణం నిలువునా తీసి మా కుటుంబానికి తీరని శోకం మిగిల్చారు. అంటూ మా కుటుంబం కన్నీరు మున్నీ రుగా వినిపిస్తోంది. నరసరావుపేట లో ఉన్న అంజిరెడ్డి హాస్పటల్ ఒక పసివాడి ప్రాణాన్ని నిలువునా తీశారు. తరచూ ఈ హాస్పిటల్ కు వెళ్లిన కొంతమంది రోగులు ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రాణాలు తీసి కూడా ఆరోగ్యశ్రీ, రోగుల నుండి అదనంగా డబ్బులు గుంజుతున్నారని ఆరోపణలు గత కొంతకాలం నుంచి ఈ ఆసుపత్రిపై ఉన్నాయి. అయినా పల్నాడు జిల్లా వైద్య శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపణలు కుప్పలు తెప్పలుగా ఆరోపణలు వస్తున్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రకాశం జిల్లా సంతమాగులూరు కు చెందిన సుధాకర్, లక్ష్మి దంపతులు కన్నీటి పర్యంతమయ్యారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో అంజిరెడ్డి హాస్పిటల్లో కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ వికటించి మూడేళ్ల బాలుడు విక్రమ ఆదిత్య ఆదివారం మృతి చెందాడు. మృతుడు నాయనమ్మ తాతయ్యలు మీడియాతో మాట్లాడుతూ సర్జరీ కి ముందు బాలుడు బాగానే ఉన్నాడని అన్ని రకాల పరీక్షలు, స్కానింగ్లు నిర్వహించి అంతా బాగుందని ఆసుపత్రి వర్గాలు చెప్పినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీలో ఉచితంగా చేస్తామని చెప్పి తమ వద్ద లక్ష యాభై వేలు డిమాండ్ చేసి చివరకురూ. 50వేల కట్టించుకున్నారు ఈ నగదుకు రసీదు కూడా ఇవ్వలేదని తెలిపారు. సర్జరీ అనంతరం మధ్యాహ్నం రెండున్నర గంటలకు సర్జరీ సక్సెస్ అని బాలుడు మత్తులో ఉన్నాడని చెప్పినట్లు తెలిపారు. నాలుగు గంటల నుండి ప్రతి అరగంటకు ఒకసారి బాలుడికి ఫిట్స్ వచ్చాయని, జ్వరం వచ్చిందని, హార్ట్ స్ట్రోక్ వచ్చిందని రకరకాలుగా చెప్తూ మభ్యపెడుతూ సాయంత్రం ఏడు గంటలకు బాలుడు మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు చెప్పినట్లు తెలిపారు. గతంలో ఈ ఆసుపత్రిపై అనేక ఆరోపణలు ఉన్న జిల్లా వైద్యాధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఆసుపత్రి అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా ఉందని ఆసుపత్రి వద్ద పలువురు చర్చించుకుంటున్నారు. ఆసుపత్రి యాజమాన్యం ఆర్థిక, రాజకీయ బలంతో అందరినీ మేనేజ్ చేస్తూ రోగుల ప్రాణాలతో చలగాటమాడుతున్నారని, ఆరోగ్యశ్రీ పేరుతో ఆస్పత్రిలో చేర్పించుకొని ప్రాణాలు తీసి బాధితులకు ఎంతో కొంత ఇచ్చి సెటిల్మెంట్ చేసుకుంటూ అటు ప్రభుత్వాన్ని ఇటు పేదలను మోసం చేస్తున్నారని పలువురు అంటున్నారు. ఆపరేషన్ కు ముందు ఎంతో చలాకీగా ఉన్న తమ మనుమడి ప్రాణాలను బలిగొన్న అంజిరెడ్డి హాస్పిటల్ పై అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలంటూ బాధితులు ఆసుపత్రి ముందు బైఠాయించిన తీరు పలువురుని కన్నీరు పెట్టించింది.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మహిళలు మృతి

(మొదటి పేజీ తరువాయి)

జి జి హెచ్ వైద్యాధికారికి సూచించారు. విషయం తెలిసిన వెంటనే కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చికిత్స పొందిన వారికి మెరుగైన వైద్యంతో పాటు, మృతుల కుటుంబాలను ఆదుకోవాలని అధికారులు సూచించారు. చేబ్రోలు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పేద ప్రజలకు నివేశన స్థలాలు మంజూరు చేయాలి

**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల మండల పరిధిలోని చిలువూరు గ్రామంలో నివసిస్తున్న పేద ప్రజలకు నివేషణ స్థలాలు మంజూరు చేయాలని, మాదిగ పల్లె స్మశాన వాటికను అగ్రవర్ణాలు ఆక్రమించుకున్నారని వెంటనే తొలగించాలని సోమవారం చిలువూరు నాగరాజు ఆధ్వర్యంలో దుగ్గిరాల తాసిల్దార్ ఐసునీతకు వినతి పత్రం అందజేశారు. పేద ప్రజలకు సొంత ఇల్లు లేకపోవడం వలన తీవ్ర వేదన కు గురవుతున్నారని సత్వరమే ఇళ్ల స్థలాలు మంజూరు చేసి శాశ్వత భవనాలు నిర్మించి ఇవ్వాలని చిలువూరు నాగరాజు అన్నారు. గత ప్రభుత్వంలో అర్హులైన పేదలకు తీరని అన్యాయం జరిగిందని, అర్హులైన పేద ప్రజలకు చిలువూరు గ్రామంలో కాకుండా ఐదు కిలోమీటర్ల దూరంలో స్థలాలు మంజూరు చేశారని ,వాటిని పేదలు తిరస్కరించారన్నారు.



గ్రామంలోని పేదలందరికీ గ్రామంలో స్థలాలు మంజూరు చేయాలని విజయ్ కుమార్ నాగరాజు తో పాటు పలువురు మహిళలు పాల్గొని వినతిపత్రాన్ని అందజేశారు .

# క్యాన్సర్ పై అవగాహన సదస్సు

## – హిందూ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**

అమరావతి రోడ్డులో గల హిందూ ఫార్మసీ కళాశాల, ఒమేగా హాస్పిటల్ వారు సంయుక్తంగా ఈ నెల 19వ తేదీ ఉదయం 9 గంటలకు రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ల ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎంవి నాగభూషణం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఒమేగా హాస్పిటల్ మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ నాగ కిషోర్, కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజీ డాక్టర్ హనీష్ పోలవరపు లు వివిధ పరీక్షలు నిర్వహించి క్యాన్సర్ నివారణ, చికిత్సపై అవగాహన తెలియజేయునున్నట్లు తెలిపారు. 35 సంవత్సరాలు పైబడిన స్త్రీలందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపల్ ఎం.వి నాగభూషణం పేర్కొన్నారు

# నిత్యం అన్నదాన పథకానికి విరాళం



**పెదకాకాని, మేజర్ న్యూస్:**

శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో జరిగే నిత్య అన్నదాన పథకానికి నూతక్కి గ్రామానికి చెందిన బొల్లా సాంబిరెడ్డిసామి రెడ్డి, భార్య విజయలక్ష్మి దంపతులు సోమవారం రూ.51,116 విరాళం అందించినట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నదాన పథకములకు భక్తుల విరివిగా విరాళములను సమర్పించి ఆలయ అభివృద్ధికి సహకరించవలసిందిగా మిత్రులకు విజ్ఞప్తి చేశారు. దాతలకు ప్రత్యేక దర్శనం, వేద ఆశీర్వచనం చేయించి శ్రీ స్వామి వారి శాశ్వతంతో సత్కరించి చిత్రపటం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోండి



**నూజెండ్ల మేజర్ న్యూస్:**

ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకున్న రైతులందరికీ 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడీ నెం) ఇస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి సుగుణా బేగం తెలిపారు. 2025-26 నుంచి పీఎం కిసాన్, అన్నదాత-సుఖీభవ, వడ్డీలేని పంట రుణాలు, ఇన్పుట్ సబ్సిడీ, సూక్ష్మ సేద్య పరికరాలు, ఇతర రాయితీ పథకాలు రైతు సోదరులు పొందాలంటే ఈ యూనిక్ ఐడి నెం ప్రామాణికంగా పరిగణించబడుతున్నదని చెప్పారు. సొంత భూమి కలిగిన ప్రతి రైతు మీ యొక్క గ్రామంలో రైతు సేవా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులును సంప్రదించి, ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ అనుసంధాన మైన మొబైల్ నెం తీసుకెళ్లి, ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ వివరాలు నమోదు చేసుకుంటే 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య పొందవచ్చన్నారు.

# విజయవాడకు కదిలిన జన సైన్యం



**వినుకొండ మేజర్ న్యూస్:**

జనసేన పార్టీ ఆధ్వర్యంలో విజయవాడ ఎంజి రోడ్డులోని శేష సాయి కల్యాణ మండపంలో జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ సమావేశం కార్యక్రమానికి వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగ శ్రీను రాయల్ ఆధ్వర్యంలో వినుకొండ నుంచి విజయవాడ కీ పట్టభద్రుల ఎమ్మెల్సీ కార్యక్రమానికి భారీ గా బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గ్రామ అధ్యక్షులు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ఘాతంతో భవన నిర్మాణ కార్మికుడు మృతి

**తెనాలి, మేజర్ న్యూస్**


భవన నిర్మాణ పనులు చేస్తూ విద్యుత్ఘానికి గురై కేసన గోపి అనే తాపీ మేస్త్రి మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన కొల్లిపర గ్రామం నుండి తెనాలి వచ్చి భవన నిర్మాణ పనులు చేసే గోపి తన పనిలో భాగంగా సోమవారం రజకచెరువు వద్దనున్న ఐలమ్మ పార్కు ఎదుట భవన నిర్మాణ పనులలో భాగంగా పరందా కడుతున్నాడు. పరందాకు కట్టే బాదు హైటెన్షన్ విద్యుత్ వైరుకు తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. విద్యుత్ ఘాతానికి గోపి అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. విషయం తెలుసుకున్న, టుటౌన్ సి ఐ రాములునాయక్ సంఘటనా స్థలానికి చేరుకునిదర్యాప్తు చేపట్టారు. కాగా మృతుడు గోపికి భార్య, ఇద్దరు ఆడపిల్లలున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు...

**పిడుగురాళ్ల మేజ న్యూస్:**

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ మాజీ తెలుగు యువత అధ్యక్షులు అయినటువంటి యరగాని హనుమంతరావు కుమార్తె వివాహ మహో త్సవం కార్యక్రమం మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కళ్యాణ మండపం నందు 15-02-2025 తారీఖున వివాహం జరిగించినారు. అయితే నూతన వధూవరులు అయినటువంటి వరుడు కాశీ ని,వధువు స్నేహ శ్రావ్యను గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పిడుగురాళ్ల పట్టణంలోని షిరిడి సాయిబాబా గుడి ఎదురు బజారులో గల వారి స్వగృహానికి వచ్చి ఆశీర్వదించి, ఆశీస్సులను, అందించారు. ఈ కార్యక్రమంలో డి.సి. చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పూలుకూరి కాంతారావు, పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీ, పల్నాడు జిల్లా జనసేన పార్టీ జాయింట్ సెక్రెటరీ దూదేకుల ఖాసీం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వడ్డవల్లి సర్వేశ్వరరావు, పిడుగురాళ్ల పట్టణ TNTUC అధ్యక్షులు యరగాని వెంకట్ (లడ్డు), మాచవరం మండలం కన్వీనర్ ఐది గుంచల వెంకటేశ్వర్లు, పిడుగురాళ్ల పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్య క్షులు యడవల్లి ఏడు కొండలు, పిడుగురాళ్ల పట్టణ గౌడ్ సంఘం నాయకులు యడవల్లి సాంబశివరావు, చిలకా శేఖర్ బాబు, తో పాటు పలువురు తెలుగుదేశం, జనసేన, బిజెపి, పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది





### జీవో 423 రద్దు చేసి గ్రామ వార్డ్ సచివాలయం

# ఉద్యోగులకు గౌరవం పెంచేలా ప్రభుత్వం కృషి చేయాలి

## మంత్రికి గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగుల అసోసియేషన్ లు సంఘాల వినతి

**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :**

ఆంధ్ర ప్రదేశ్ గ్రామ వార్డ్ సచివాలయం డిపార్ట్మెంట్ వారి ఆద్వర్యంలో గ్రామ వార్డ్ సచివాలయం శాఖ గౌరవ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, గ్రామ వార్డ్ సచివాలయం శాఖ సెక్రెటరీ కాటమనేని భాస్కర్ ఐఏఎస్, డైరెక్టర్ శివ ప్రసాద్ ఐఏఎస్ అధ్యక్షతన జరుగుతున్న సమావేశంలో గ్రామ వార్డ్ సచివాలయం వ్యవస్థ రేషనలైజేషన్ గురించి చర్చ జరుగుతున్న నేపద్యంలో గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగుల అసోసియేషన్‌లు సంఘాలు ప్రతినిధులు తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు రాజకుమార్ మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ సమావేశంకి హాజరు కావడం జరిగింది ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ అజిత్ మాట్లాడుతూ వార్డ్ ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు ను జి.ఓ 423 ద్వారా పూర్తిగా సచివాలయం వ్యవస్థ నుండి సెపరేట్ చేసి అర్బన్ లోకల్ బాడీ లలో పారిశుధ్య కార్మికులు పని వేళలు అమలు పరచటం మరియు మునిసిపాలిటీ సానిటరీ మేస్త్రీ విధులు చేయించుట వలన వార్డ్ ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు తీవ్ర మనోభావంకి గురిఅవుతూ ఆత్మ గౌరవం కోల్పోవటం జరుగుతుంది తక్షణమే ఈ జీవో 423 రద్దు చేయాలని, వార్డ్ సచివాలయం కార్యాలయం నుండి ఆఫీస్ పనివేళలు లలో తోటి వార్డ్ సచివాలయం ఉద్యోగులు తో కలిసి ప్రజలకు సేవలు అందించేవిధంగా ఏర్పాటు చేయాలి అని, లైన్ డిపార్ట్మెంట్ లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, పబ్లిక్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్,ఫారెస్ట్ ఎన్విరాన్మెంట్ డిపార్ట్మెంట్, సైన్స్ అండ్ టెక్నాలజీ,ఫుడ్ ఇన్స్పెక్టర్



లు గా,బర్త్ డెత్ సబ్ రిజిస్ట్రార్‌లుగా, మ్యారేజ్ సబ్ రిజిస్ట్రార్ లు గా,ఎన్విరాన్మెంట్ ఇంజినీర్‌లుగా ఇతర వివిధ రకాల ప్రభుత్వ శాఖల లోకి తీసుకొని మెర్జ్ చేయాలి అని, విద్యా అర్హతలు, సాంకేతిక అర్హతలు ఆధారంగా వార్డ్ సచివాలయం ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు సేవలు సమర్థవంతంగా వినియోగించుకోవాలి అని కోరటం జరిగింది. దానిపై మంత్రి స్పందిస్తూ సీనియర్ అధికారులు కమిటీ ఆధ్వర్యం లో అన్ని సమస్యలు పరిశీలించి పరిష్కార మార్గాలు ఏర్పాటు చేస్తాము అని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో వార్డ్ శానిటేషన్ ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు అసోసియేషన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 166/2020 రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ బుల్లియ్య, జనరల్ సెక్రెటరీ బండారు శ్రీనివాసరావు, ట్రెజరరు దుర్గారావు, మరియు రాష్ట్ర నాయకులు హైదయతు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కరాటి పోటీల్లో సత్తా చాటిన సత్తెనపల్లి విద్యార్థులు

**గుంటూరు, రూరల్ మేజర్ :**



జాతీయస్థాయి కరాటే పోటీలు బాపట్ల జిల్లా,అద్దంకి లోని గీతా మందిర్‌లో ఘనంగా జరిగాయి. ఈ పోటీలను ఆర్ బి డ్రాగన్స్ చుట్టూ ఖాన్ సంస్థ వారు నిర్వహించారు. ఈ పోటీలకు ఆర్బి డ్రాగన్స్ ఆర్గనైజర్ పి. రాంబాబు బ్లాక్ బెల్ట్ సెవెంత్ డాన్, సీనియర్ కరాటే మాస్టర్ జి.సాయిరామ్ బ్లాక్ బెల్ట్ ఫిఫ్త్ డాన్ రెఫరేగా వ్యవహరించారు. ఈ పోటీలలో సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ నందు మూడు సంవత్సరాలుగా కోచ్ రవి శిక్షణలో ట్రైనింగ్ పొందుతున్న విద్యార్థినీ, విద్యార్థులు వివిధ రంగాలలో పాల్గొని విజయం సాధించారు. బాలికల విభాగంలో సందేపోగు లికిత, కె.అశ్విత, ఎస్.ధనశ్రీ, జి.మాన్విత, యు.యాషి మొదటి బహుమతులు సాధించారు. ఎం.మంజు మహి,యు.ఖ్యాతి, జె.జోషిత రెండవ బహుమతులు సాధించారు..అలాగే బాలురలో ఏ. మోనో హర్షిత్, ఎం.సాయి కిరణ్, ఎస్. సోము షణ్ముక్, ఏం.సాయి ప్రణవ్,జి.సాత్విక్ మొదటి బహుమతులు సాధించారు. ఆర్.గణేష్, జి.సాత్విక్ రెండవ బహుమతులు సాధించారు.. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను సత్తెనపల్లి పట్టణపు బొప్పన బ్రహ్మయ్య అభినందించారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి సిఐ మాట్లాడుతూ విద్యార్థులు ఆటలతో పాటు చదువు కూడా ముఖ్యమని కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి చదువును, ఆటలను రెండు కళ్ళులాగా సమానంగా చూడాలని కోరారు. దీనివలన భవిష్యత్తులో విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై.పవన్ కుమార్, ఏఎస్ఐ పసుపులేటి సుబ్బారావు, బండారు గౌతం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

# అన్నీ ఉన్నా... అల్లుడి నోట్లో శని....




**పెదకాకాని,మేజర్ న్యూస్ :-**

అన్నీ ఉన్నా.. అల్లుడి నోట్లో శని అన్న చందాన... వెనిగండ్ల గ్రామ పంచాయతీ ఉంది. పంచాయతీలో సుమారు రూ.1కోటి,70 లక్షలు నిధులు ఉన్నా అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామంలో శివారు కాలనీలైన ఎస్సీ,ఎస్టీ కాలనీలలో డ్రైనేజీ, పారిశుద్ధ్యం ఘనంగా ఉంది. కొద్దిపాటి వర్షానికి డ్రైనేజీలు పొంగి, పొర్లి రోడ్ల పైన, ఇళ్లలోకి మురుగునీరు వస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. గతంలో సిమెంట్ రోడ్లు పనులు చేసిన కాంట్రాక్టులకి డబ్బులు చెల్లించకపోవడంతో కొత్తగా పనులు చేయడానికి కాంట్రాక్టర్ల లు ఎవరు ముందుకు రావడం లేదు. దీంతో పంచాయతీలో నిధులు కదలకుండా అట్లానే ఉన్నాయి. గ్రామంలో సర్పంచి వార్డు మెంబర్లు, సర్పంచ్ రెండు వర్గాలుగా విడిపోయి గ్రామ అభివృద్ధికి ఆటంకం కలుగుతుంది. గ్రామంలో ఏ పని చేయాలన్నా ఒకరికి ఒకరు అడ్డుకోవడంతో ఎక్కడ పనులు అక్కడే ఉండిపోయాయి. చివరికి బ్లీచింగ్ గాని, పాంకింగ్ చేయటం మర్చిపోయారు. గ్రామంలో అంత నిధులు ఉన్నా గ్రామాభివృద్ధికి నోచుకోలేదని గ్రామంలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామంలో పనులు ఎక్కడ వేసిన గొంగళి అన్న చందాన అభివృద్ధి ఆమడ దూరంలో ఆగిపోయింది. మంచినీటి సమస్య తీవ్రంగా మారింది. పైపులు రిపేర్ల సాకుతో రెండు మూడు రోజులకు ఒకసారి నీటిని వదులుతున్నారని వారు విచారణ రక్తం చేశారు. శివారు కాలనీలో పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, అధ్వానంగా ఉండి మురుగునీటిలో దోమలు దోమల చేరి అనేక వ్యాధులు వచ్చిన సందర్భం లేకపోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పంచాయతీలో ఉన్న నిధులతో రామాభివృద్ధి చేయాలని ప్రజల కోరుతున్నారు.

# కాజ టోల్ ప్లాజాను తొలగించాలి

## ప్రయాణికుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నన్నపనేని నాగేశ్వరావు

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

కాజ టోల్ ప్లాజా వద్ద అధికంగా టోల్ ఫ్రీ వసూలు చేయటాన్ని ప్రయాణికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ బాల వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి నన్నపనేని నాగేశ్వరరావు ప్రశ్నించారు. సోమవారం మంగళగిరి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి నన్నపనేని నాగేశ్వరావు మాట్లాడుతూ కాజా టోల్ ప్లాజా వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, గతంలో అనేక పోరాటాలు చేశామన్నారు.




రోడ్డు పనులు చేయకుండానే కర్నూలు జిల్లా కి చెందిన సాయి ఎంటర్ప్రైజెస్ కు కాంట్రాక్ట్ ఇచ్చారని, అయితే వారు వెంటనే టోల్ చార్జ్ పెంచటం సరికాదన్నారు. టోల్ ఫీజు పెంచడం వల్ల విజయవాడ, గుంటూరు పరిధిలో టోల్ పే వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిబంధన మేరకు 79 కిలోమీటర్ల దూరంలో టోల్ ప్లాజా ఉండకూడదని, దీనిపై లారీ ఓనర్స్ దేనికి మౌనం అని ప్రశ్నించారు. గతంలో రూ. 150 ఉండే నెలవారీ టోల్ పాస్ మంగళగిరి వాహనాలకు ప్రస్తుతం రూ. 340 రూపాయలు చేశారని దీనిపై తాము ఖచ్చితంగా పోరాటం చేస్తామన్నారు. గుంటూరు- విజయవాడ మధ్యలో టోల్ గేట్ తొలగించాలని డిమాండ్ చేశారు.

అభివృద్ధి చెందిన మంగళగిరిలో హైకోర్టుకు సంబంధించిన లాయర్లు ఎవరైనా ఈ విషయంపై పిటిషన్ వేయాలని కోరారు. రోడ్లు మరమ్మతులు చేయకుండా టోల్ ఫ్రీ వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. వాహనదారుల నుండి రోడ్ టాక్స్ లు, పెట్రోల్ పై టాక్స్ లు వసూలు చేస్తున్నారని దీనిపై ప్రయాణికుల సంక్షేమ సంఘం తరపున న్యాయపోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని నాగేశ్వరరావు తెలిపారు.

# కెఎల్ యు లో జాతీయ స్థాయి చిత్రమేళా

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

వడ్డేశ్వరం కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్ ఆధ్వర్యంలోని ఫిల్మ్ టెక్నాలజీ క్లబ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన చిత్రమేళా కు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులు పాల్గొని వారు రూపొందించిన షార్ట్ ఫిలిమ్స్, లఘు చిత్రాలు, ఫోటోగ్రఫీ, రీల్స్ తయారీ తదితర పోటీలలో పాల్గొని తమ సృజనాత్మకతను, అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన జట్లు పోటీ పడ్డాయి. ముఖ్య అతిథిగా తెలుగు చిత్ర పరిశ్రమ అసిస్టెంట్ డైరెక్టర్ కళ్యాణ్ కద్దాల విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. డైరెక్టర్ కళ్యాణ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో చిత్ర పరిశ్రమలో మంచి భవిష్యత్తు ఉందన్నారు. ఎవరికైతే చిత్ర పరిశ్రమపై ఇష్టం, అభిరుచి ఉందో వారు సినీ రంగంలోకి రావడానికి చాలా అవకాశాలు ఉన్నా యని అన్నారు. అందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. చిత్రనిర్మాణంపై కూడా విద్యార్థులు తమ అభిరుచిని కొనసాగించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ డైరెక్టర్ పి. సాయి విజయ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో విద్యార్థులకు చిత్ర పరిశ్రమలో మంచి అవకాశాలు లభిస్తున్నందున నటించే ఆసక్తి కలవారు ఆ దిశగా ప్రయత్నాలు చేయాలని కోరారు. కార్యక్రమంలో అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ కె. ఆర్. ఎస్. ప్రసాద్, విద్యార్థి సలహాదారు ఖాన్ గారు , అసోసియేట్ డీన్ శ్రీధర్, పావనిల చేతుల మీదుగా బహుమతుల అందజేశారు. షార్ట్ ఫిల్మ్ విజేతలు మార్పు అనే అంశంపై న విజ్ఞాన్ యూనివర్సిటీ విద్యార్థులు ప్రథమ బహుమతిని గెలుచుకోగా, ద్వితీయ బహుమతిని కెఎల్ విశ్వవిద్యాలయం (ఇచ్చా దారి), తృతీయ బహుమతిని నిట్ తాడేపల్లిగూడెం (ది బ్లైండ్) గెలుచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ శ్యాంసుందర్, ప్రొఫెసర్ రాజా , బికాస్ శర్మ, ఫిలిం టెక్నాలజీ క్లబ్ లీడ్ అమిష్ కుమార్, ఆర్యని విద్యార్థి నిర్వాహకులు గా వ్యవహరించారు. కార్యక్రమంలో వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సులర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్,సాక్ డైరెక్టర్ పి సాయి విజయ్ తదితరులు పాల్గొన్నారు.


జాతీయ స్థాయి చిత్ర మేళా ను ప్రారంభిస్తున్న తెలుగు చిత్ర పరిశ్రమ అసిస్టెంట్ డైరెక్టర్ కళ్యాణ్, కెఎల్ యు సాక్ డైరెక్టర్ పి సాయి విజయ్ తదితరులు.

# మహా శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ కంచి శ్రీనివాసరావు



**రెంటచింతల,మేజర్ న్యూస్:**

శాంతియుత వాతావరణంలో మహాశివరాత్రి వేడుకలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు అన్నారు సోమవారం రెంటచింతల మండలం సత్రశాలలో మహాశివరాత్రి ఏర్పాట్లు జరుగుతున్న సందర్భంగా భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు ఈ సందర్భంగా ఎస్పి కంచి శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహాశివరాత్రి వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా శాంతి భద్రతలను నిరంతరం పోలీస్ శాఖ పర్యవేక్షణ చేస్తుందన్నారు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు ఆలయ ప్రాముఖ్యతను అర్చకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచు కొని ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయనతోపాటు గురజాల డిఎస్పి జగదీష్ రెంటచింతల ఎస్సై తదితరులు ఉన్నారు

## ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి- ఏవో రామమ్మ

**మాచవరం, మేజర్ న్యూస్**



మాచవరం మండలంలోని మాచవరం-1 రైతు సేవ కేంద్రంలో మండల వ్యవసాయ అధికారిని రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలములో ఉన్న పొలం ఉన్న ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి పట్టాదారు పాస్ పుస్తకం లేదా 1- బి, ఆధార్ కార్డు మరియు ఆధార్ కు లింక్ అయిన ఫోన్ తీసుకొని రైతు సేవ కేంద్రంలోని వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని తెలియజేశారు. అదే విధంగా కంది కొనుగోలుకు కూడా రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది యం.కరుణ కుమారి యం. నరసయ్య మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# దాడి చేసిన వ్యక్తిపై మహిళా ఫిర్యాదు

**నూజండ్ల మేజర్ న్యూస్:-**

మండలంలోని పాత చెరుకుంపాలెం కు చెందిన బచ్చు నాగలక్ష్మి ఆమే భర్త కలిసి ఇంట్లో కిరాణా దుకాణం నిర్వహిస్తున్నారు. గ్రామానికి చెందిన రమణారెడ్డి అనే వ్యక్తికి కిరాణా సరుకులు అప్పుగా ఇచ్చామని, వాటి తాలూకు డబ్బులు చెల్లించాలని అడిగితే డబ్బులు ఇవ్వకుండా దాడి చేసి, అసభ్యకరంగా మాట్లాడాడని నాగలక్ష్మి సోమవారం ఐనఓలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు నేపథ్యంలో ఈ సంఘటన పై విచారణ చేపట్టామని పోలీసులు తెలిపారు.

# ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల సమీక్షా సమావేశం పాల్గొన్న శాసనసభ్యులు డా.అరవింద బాబు

**నరసరావుపేట, మేజర్ న్యూస్:-**



నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ గ్రాడ్యు యేట్ ఎన్నికల సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా నరసరావుపేట శాసన సభ్యులు డా.చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డా" చదలవాడ అరవింద బాబు మాట్లాడుతు కృష్ణ-గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల విధి విధాలను తెలియజేసారు టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాను గెలిపించే విధంగా కృషి చేయాలనీ కోరారు క్లస్టర్ యూనిట్ బూత్ ఇంచార్జిలు ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటర్ ను కలిసి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమలను వివరించాలని కోరారు 26వ తేదీ కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి తిరునాళ్లను 27వ తేదీ ఎమ్మెల్సీ ఎన్నికలను సమిష్టి కృషితో విజయవంతంగా జరుపుకుందామని అన్నారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట పరిశీలికులు మన్నవ మోహన్ కృష్ణ డాక్టర్ సెల్ లీగల్ సెల్ సభ్యులు క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్లు టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.





# నరసరావుపేటలో వైసీపీ నుండి టీడీపీలో చేరిన మాజీ సర్పంచ్

**నరసరావుపేట, మేజర్ న్యూస్:-**

నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం నల్లగార్లపాడు మాజీ సర్పంచ్ దేవరపల్లి అంజిరెడ్డి నరసరావుపేట నియోజకవర్గం కార్యాలయం నందు నరసరావుపేట శ్యాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో వైసీపీ నుండి టీడీపీలోకి చేరారు వారిని వారితో ఉన్న కార్యకర్తలను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే డా"చదలవాడ అరవింద బాబు ఈ కార్యక్రమంలో రొంపిచర్ల మండలం నాయకులు పాల్గొన్నారు.





# మానవత్వం చేరుకున్న పోలీసులు





**తెనాలి, మేజర్ న్యూస్**

ప్రమాదవశాత్తూ కాల్వలో జారిపడిన వ్యక్తిని రక్షించి తెనాలి ట్రాఫిక్ పోలీసులు మానవత్వం చాటుకున్నారు. మార్కెట్లో పండ్ల వ్యాపారం చేసే సుభాని అనే వ్యక్తి మూడు రోజుల క్రితం తెల్లవారుజామున మూత్రవిసర్జన చేస్తూ కళ్లుతిరిగి తూర్పు కాల్వలో పడిపోయాడు. దీంతో తలకు గాయమై స్పృహ కోల్పోయాడు. కాల్వలో వ్యర్థాలపై అతన్ని సోమవారం ట్రాఫిక్ సిబ్బంది గమనించి తాళ్ల సహాయంతో రక్షించారు. తెనాలి ట్రాఫిక్ పోలీసుల తీరును పలువురు ప్రజలు ప్రశంసించారు.

# పట్టపగలే తురకపాలెంలో చోరీ

## రూ 90వేలు నగదు.. ఐదు సవర్ల బంగారం అపహరణ

**మాచవరం, మేజర్ న్యూస్**

మండలంలోని తురకపాలెం గ్రామంలో ఒక గృహంలో చోరీ జరిగింది. దీనికి సంబంధించి మాచవరం పోలీసులు కథనం మేరకు తురకపాలెం గ్రామానికి చెందిన షేక్ పెద్ద దర్యావలి కార్పెంటర్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు . ఆదివారం ఉదయం పిడుగురాళ్ల వెళ్లాడు ఇంట్లో వారు పొలానికి వెళ్లారు. దర్యావలి పిడుగురాళ్ల నుంచి మధ్యాహ్నం తిరిగి వచ్చేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గమనించాడు. లోపలకు వెళ్లి చూడగా బీరువా పగలగొట్టి ఉండటానికి గమనించాడు. బీరువాలో ఉన్న డబ్బులు బంగారం కనిపించలేదు. సుమారు 90000 నగదు , ఐదు సవర్ల బంగారం అపహరణకు గురైనట్లు గమనించి విషయాన్ని పోలీసులకు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని పరిసర ప్రాంతాన్ని పరిశీలించారు. క్లూస్ టీం సంఘటన స్థలాన్ని పరిశీలించి వేలిముద్రలు సేకరించింది . పెద్ద దరియా వారి ఫిర్యాదు మేరకు ఎస్సై సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రశ్నించే గొంతు లేకపోతే పాలకులు నియంతలా తయారు అవుతారు

## ప్రశ్నించే గొంతుక కె ఎస్ లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వండి - ప్రజా సంఘాల ప్రచారం

**గుంటూరు మేజర్ న్యూస్ :**

ప్రశ్నించే గొంతు లేకపోతే పాలకులు నియంతల తయారవుతారని ప్రశ్నించే గొంతు ఉంటే సామాన్యుల సమస్యలు చర్చకు వస్తాయని అందుకోసం ప్రజల పక్షాన నిలిచే పిడిఎఫ్ అభ్యర్థి కేసు లక్ష్మణరావును గెలిపించాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నగరంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రజా పోరాటాల సందర్భంగా ప్రత్యక్షంగా ఉంటూ, శాసనమండలిలో సామాన్యుల గొంతు వినిపిస్తూ ఉన్నటువంటి కె.ఎస్.లక్ష్మణరావును గెలిపించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నగరంలో ప్రచార నిర్వహించారు. ఉద్యోగ, నిరుద్యోగ, కౌలు రైతు, రైతు, మైనార్టీ ,మహిళ, కార్మిక సమస్యలపై అనేక ఉద్యమాల్లో ప్రత్యక్షంగా భాగస్వామ్యం కేఎస్ లక్ష్మణరావు అయ్యారని తెలిపారు. నగరంలో పాత గుంటూరు, గుజ్జనగుండ్ల, నల్లచెరువు, గోరంట్ల, సాయిబాబా రోడ్డు తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో యం సూర్యారావు, యం భాస్కరయ్య,బి ముత్యాలరావు, కే శ్రీనివాసరావు, బి సుధాకిరణ్,కాశీం షహీద్, కాశిం వలి,ఏ నికల్సన్,ఇల్లూరి బాబురావు,కే గంగాధర్, ఎల్.అరుణ,జి రమణ, కే సుధీర్, కార్తీక్, టి శ్రీనివాస్, వై కృష్ణకాంత్, ఏ యశ్వంత్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 17 నుండి జరుగనున్న10వ తరగతి పరీక్షలకు

# సర్వం సిద్ధం చేయండి

### పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేయండి

### పరీక్ష కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్లను మూసి వేయించండి - జిల్లా కలెక్టరు నాగలక్ష్మి

**గుంటూరు మేజర్ న్యూస్:**

గుంటూరులోని జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో మార్చి 17 నుండి జరుగనున్న10వ తరగతి పరీక్షల నిర్వహణపై కలెక్టరు, జిల్లా మేజిస్ట్రేట్, గుంటూరు వారు సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశములో జిల్లా కలెక్టరు నాగలక్ష్మి మాట్లాడుతూ, ప్రతి పరీక్ష కేంద్రం నందు ఫ్యాన్లు, విద్యుత్, మంచి నీరు, ఫర్నిచర్ తదితర సౌకర్యాములు కలిగియుండాలని అధికారులకు ఆదేశములు జారీచేశారు. ప్రతి పరీక్షా కేంద్రము నందు సంబంధిత వైద్య సిబ్బంది ప్రథమ చికిత్సకిట్లు, ఓఆర్ ఎస్ మొదలైనవి వాటితో అందుబాటులో ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించాలని సూచించారు. అలాగే పరీక్ష జరిగే దినాలలో జిరాక్స్ సెంటర్లను పరీక్షా కేంద్రముల వద్ద పరీక్షల సమయములలో మూసివేయించాలని సూచించారు. పిల్లలు పరీక్షలు రాయుటకు అనువుగా ఆయా దినాలలో ఎక్కువ ఆర్టిసి బస్సుల ను నడపాలని అధికారులను ఆదేశించారు. మండల స్థాయి అధికారులను వారిని మండలములలోని పరీక్షా కేంద్రములను



ముందుగానే సందర్శించి ఏర్పాట్లను పరిశీలించా లని సూచించారు. పరీక్షా సిబ్బందిని ముందుగానే నియమించుకోవాలని ఎక్కడా ఎటువంటి కొరత లేకుండా చూసుకోవాలని తెలియజేశారు. చివరగా పరీక్షలు ప్రశాంత వాతావారణంలో ఎటువంటి సంఘటనలు జరుగకుండా విద్యార్థులకు ఎటువంటి ఆసౌకర్యం లేకుండా సుహృద్భావ వాతావరణంలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యాక్రమములో జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి, ఇతర శాఖల ఉన్నాతాధికారులు పాల్గొన్నారు.

# కాశీ విశ్వేశ్వరుని ఆలయంలో లోకేష్ దంపతుల పూజలు

## విశాలాక్షి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ

మంగళగిరి మేజర్ న్యూస్: పవిత్ర గంగానది ఒడ్డున కొలువై ఉన్న కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయాన్ని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. జ్యోతిర్లింగాల్లో ప్రసిద్ధిగాంచిన కాశీ విశ్వేశ్వరుని ఆలయంలో లోకేష్ దంపతులు భక్తిప్రపత్తులతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు విశ్వనాథుని ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించి, లోకేష్ దంపతులకు ఆశీర్వచనాలు చేశారు. అనంతరం శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదాలను అందజేశారు. అంతకుముందుకు వారణాసిలోని పురాతన ఆలయాల్లో ఒకటైన కాలభైరవ స్వామి ఆలయాన్ని నారా లోకేష్, బ్రహ్మణి దంపతులు సందర్శించారు. విశ్వేశ్వరుని ఆలయ సందర్శన అనంతరం అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటైన కాశీ విశాలాక్షి ఆలయాన్నిలోకేష్ దంపతులు సందర్శించి పూజలు చేశారు.



ఆది పరాశక్తి అవతారాల్లో 4వ అవతారంగా విశాలాక్షి దేవి కాశీలో అవతరించింది. ఈ సందర్భంగా విశాలాక్షి అమ్మవారికి లోకేష్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు.

## రోడ్డు ప్రమాద ఘటనపై ఎమ్మెల్యే ధూళిపాళ్ళ దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు సంతాపం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** నారా కోడూరు-బుడంపాడు మధ్య జిబిసి రోడ్డుపై ఆదివారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సోమవారం ఉదయం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి ఓదార్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గుంటూరు జీజీహెచ్ లో చికిత్స పొందుతోన్న క్షతగాత్రులను పరామర్శించి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోస్ట్ మార్టం త్వరగా ముగించి మృతదేహాలను బాధిత కుటుంబాలకు అప్పజెప్పాలని జీజీహెచ్ సూపరిడెంట్ ను. ఎమ్మెల్యే ధూళిపాళ్ళ. కోరారు. మృతులు చేబ్రోలు మండలం శుద్ధపల్లి గ్రామానికి చెందినవారు. బాధిత కుటుంబాలను కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా అందిస్తామని చెప్పారు. బుడంపాడు-పొన్నూరు రోడ్డును నేషనల్ హైవేగా గుర్తించాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. గతంలో ఈ రోడ్ మీద ఎక్కువగా ప్రమాదాలు జరిగేవి. ఈ రోడ్లో ఉన్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకునే 7 మీటర్లుగా ఉన్న రహదారిని 10 మీటర్లుకు విస్తరించాం. అని చెప్పారు. అయినా ఇంకా ట్రాఫిక్ రద్దీ కొనసాగుతూనే ఉందన్నారు. ఈ రోడ్ మీద 22 వేల వాహనాలు తిరుగుతున్నాయని ధూళిపాళ్ల చెప్పారు. పొన్నూరు, బాపట్ల మీదుగా 214-ఏ కలుస్తుంది. ఈ రోడ్డును నేషనల్ హైవేగా అప్ గ్రేడ్ చేయడానికి కేంద్ర మంత్రి పెమ్మసాని, బాపట్ల ఎంపీ కూడా కృషి. చేస్తున్నారని ధూళిపాళ్ల తెలిపారు.



## ఇష్టారాజ్యంగా శానిటరీ ఇన్స్పెక్టర్ల తీరు

### పట్టణంలో కుంటుపడుతున్న పారిశుధ్యం చోద్యం చూస్తున్న అధికారులు

**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి పురపాలక సంఘంలో ప్రజారోగ్య విభాగంలో శానిటరీ ఇన్స్పెక్టర్ల తీరు ఇష్టారాజ్యంగా మారిపోతుంది. క్రింది స్థాయి సిబ్బంది విధులకు రాకుండా గైర్హాజరు అవుతుండడంతో వాటి స్థానంలో బదిలీ పేరుతో మరొకరిని నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేస్తున్నారు. విధులకు హాజరు కానీ వారివద్దనుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సాధారణంగా పారిశుధ్య కార్మికులు అనారోగ్య కారణం కానీ వ్యక్తిగత పనులపై ఎక్కువ రోజులు సెలవు కావాల్సిన సమయంలో పని కుంటుపడ కుండా ఉండేందుకు వారి స్థానంలో మరో వ్యక్తిని ఏర్పాటు చేస్తుంటారు. దీన్ని బదిలీ అని పిలుస్తారు. గతంలో పారిశుధ్య కార్మికులకు పరిమితమైన బదిలీలు నేడు నగరదీపికల వరకు విస్తరించింది. 2010 వ సంవత్సరంలో నాటి మున్సిపాలిటీ కమిషనర్ గా పనిచేసిన వెంకటకృష్ణ తడి, పొడి చెత్త వేరు చేసే విధానం కోసం రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నగరదీపిక వ్యవస్థను తెనాలిలో శ్రీకారం చుట్టారు. స్వచ్ఛ తెనాలి, స్వచ్ఛతా అవార్డుల విషయాన్ని పక్కన పెడితే ఆనాటి నుండి నగర దీపికలు వ్యవస్థపై అనేక ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. నగరదీపిక వ్యవస్థపై గతంలో కౌన్సిల్ లో కూడా నగరదీపిక వ్యవస్థను రద్దు పర్చాలని కొందరు కౌన్సిలర్లు లేవనెత్తారు. గత వైసీపీ ప్రభుత్వం వార్డు స్థాయిలో వ్యవస్థను బలపర్చేందుకు సచివాలయం వ్యవస్థను తీసుకువచ్చింది. ఇందులో భాగంగా పారిశుధ్య నిర్వహణ కోసం శానిటరీ సెక్రటరీలను నియమించింది. రోజురోజుకు విస్తరిస్తున్న తెనాలి పట్టణంలో పనిచేసే పారిశుధ్య కార్మికుల కంటే పర్యవేక్షకులు ఎక్కువయ్యారన్న విమర్శలు వస్తున్నాయి. బదిలీ పేరుతో కొత్తవారిని తెచ్చి తాత్కాలికంగా పనిచేయించడంతో నిర్వహణపై అవగాహన లేకపోవడంతో వారు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. దీనివల్ల పారిశుధ్య నిర్వహణ కుంటుపడుతున్నది. స్వచ్ఛ భారత్ పేరుతో గృహాల నుండి తడిచెత్త, పొడిచెత్తను ఇళ్ల వద్దనే వేరుచేసే ప్రక్రియ కోసం ఏర్పాటుచేసిన నగరదీపిక వ్యవస్థ రోజురోజుకు నిర్వీర్యం అవుతున్నదన్న వాదనలు వస్తున్నాయి. వీరు చెత్త సేకరణపై మాత్రమే దృష్టి సారించకుండా ఇతర పనులకు పురమాయి స్తుండడంతో పారిశుధ్య నిర్వహణ అంతంత మాత్రంగా ఉంది. పారిశుధ్య నిర్వహణపై తరచూ పిర్యాదులు వస్తున్నా శానిటరీ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది తీరులో మాత్రం మార్పు రావడంలేదు. కార్మికుల విషయంలో ఉదాసీనత వైఖరి అవలంబిస్తున్న కొందరు శానిటరీ ఇన్స్పెక్టర్లు నగరదీపికలపై తాజాగా ఇదే వైఖరి అవలంబిస్తున్నారు. పట్టణంలోని మారీసు పేటకు సంబంధిచిన ఓ వార్డులో నగరదీపికగా పనిచేస్తున్న ఓ మహిళ వ్యక్తిగత పనుల నిమిత్తం సదరు శానిటరీ ఇన్స్పెక్టర్ ను సెలవు కావాలని కోరడంతో తమస్థానంలో మరో మహిళను ఏర్పాటుచేసేందు ఆయన సలహా ఇచ్చినట్లు సమాచారం. ఇదే అదనుగా ఆ మహిళా మరో నగరదీపిక ద్వారా మధ్యవర్తిత్వం నడిపి మరో మహిళను తాత్కాలికంగా ఆమెకు బదులుగా విధులు నిర్వర్తించేందుకు ఏర్పాటుచేసినట్లు తెలుస్తున్నది. సాధారణంగా ఇటువంటి సంఘటనలు క్రింది స్థాయి నాయకుల ప్రమేయంతో జరుగుతుంటాయి. ఇటువంటి ఖాళీలు ఏర్పడినప్పుడు వారికి సంబంధించిన వారికి అవకాశం కల్పించాలని చూస్తుంటారు. అయితే వారిదృష్టికి తీసుకు రాకుండా వారి ప్రమేయం లేకుండా క్రిందిస్థాయిలోనే ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని వారు గుసగుసలాడుకుంటున్నారు. ఇటు వంటి నిర్ణయం తీసుకోవడం పలు విమర్శలకు తావిస్తున్నది. ఈ విషయంలో డబ్బులు చేతులు మారాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అసలే పారిశుధ్య నిర్వహణ అంతంతమాత్రంగానే ఉండడం ఇటువంటి నియామకాలతో మరింత కుంటుపడుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై మున్సిపల్ ప్రజారోగ్య విభాగపు అధికారిని డాక్టర్ హెలెన్ నిర్మలను వివరణ కోరగా బదిలీ తనదృష్టికి రాలేదన్నారు. ఈ విషయాలపై విచారిస్తానని చెప్పారు. మున్సిపల్ కమీషనర్ బి.శేషన్నను వివరణ కోరగా నగరదీపికల విషయంలో బదిలీ వర్తించదన్నారు. నగరదీపిక సెలవు, బదిలీ విషయం తన దృష్టికి రాలేదన్నారు. విచారణ జరుపుతామని ఆయన స్పష్టం చేశారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సూర్య www.suryaa.com

"నేటి దినపత్రిక సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | |
|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య) బ్యూరో ఇన్‌చార్జి. ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987 | వి.వెంకటరెడ్డి బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991 |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466 | జి.హిరన్మాయి(కన్నల్) నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327 |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201 | వై.ఏసుబాబు గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9866246951 | చెవుల రంగారావు మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635 |
| యం.కృష్ణ మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149 | వి.రవికుమార్ తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200 | డి. చైతన్య వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453 | వి.లూథర్ నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078 |
| జి.ఏలియా ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959 | బి.సాంబశివరావు రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676 | రమేష్ దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840 |
| కె.నాగరాజు రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000 | డి.రమేష్ ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్ శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987 | బి.గురవయ్య వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్ వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723 | పి.మణికంఠ మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్ మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441 | రమేష్ క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828 | ఎస్.విజయభాస్కర్ గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538 | షేక్ నాగూర్ నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్ వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239 | నాగరాజు మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913 | రమేష్ నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు. |